క్లుప్తంగా

రంజాన్ దీక్షలు ప్రారంభం


ప్రార్థన చేస్తున్న ముస్లింలు

పుంగనూరు: రంజాన్ మాసం తొలిరోజు ఉపవాస దీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ముస్లింలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. వేకువజాము నుంచి సాయంత్రం వరకు కఠోర ఉపవాస దీక్షలు కొనసాగించారు. ఐదు సార్లు ప్రార్థనలు చేసి, ఖురాన్ పఠించారు. సాయంత్రం మసీదుల వద్ద రొట్టెలు, ఖర్జురాలు, పండ్లు దానం చేశారు.

స్నానపు గదుల నిర్మాణానికి విరాళం



పలమనేరు: మండలంలోని మొరం పంచాయతీ అంజనాద్రి శ్రీఆంజినేయస్వామి ఆలయం వద్ద భక్తుల స్నానపు గదుల నిర్మాణం కోసం పలమనేరు పరిరక్షణ సమితి నిర్వాహకులు శుక్రవారం రూ.10వేల విరాళాన్ని ధర్మకర్త ఈశ్వరయ్యకు అందించారు. పీపీఎస్ కార్యదర్శి నరసింహులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలకు తక్షణ పరిష్కారం

చౌడేపల్లె: మండలంలో ఇటీవల మంత్రి పెద్దిరెడ్డి నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన విద్యుత్ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టినట్లు ట్రాన్స్‌కో ఏఈ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం ఏ.కొత్తకోట పంచాయతీ అంకుతోటపల్లెలో విద్యుత్ స్తంభం ఏర్పాటు పనులను ప్రారంభించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవ తో మండలానికి 716 విద్యుత్ స్తంభాలు మంజూరయ్యాయని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో వారం రోజుల్లో స్తంభాలు నాటే పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 25 మంది గైర్హాజరు

పుంగనూరు: ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు శుక్రవారం 25 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. శుక్రవారం పట్టణంలో మూడు సెంటర్లలో పర్యవేక్షణాధికారులు రెడ్డెప్ప, కమలాకర్, విజయకుమారి ఆధ్వర్యంలో పరీక్షలు పకడ్బందీగా జరిగాయి. మూడు సెంటర్లలో 629 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా, 25 మంది విద్యార్థులు హాజరుకాలేదు.

ఎన్ఎంఎంఎస్‌లో ప్రతిభ



పులిచెర్ల(కల్లూరు): మండలకేంద్రమైన పులిచెర్ల హైస్కూల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న కుషితశ్రీ ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో జిల్లాలో నాలుగో ర్యాంకు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ తెలిపారు. బాలికను ఉపాధ్యాయులు అభినందించారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం



బాబూరమేష్, వెంకటరమణ

చౌడేపల్లె: యూటీఫ్ మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా కార్యదర్శి జగన్‌మోహన్ అధ్యక్షతన ఏకగ్రీవంగా శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా ఎం.ఈశ్వరయ్య, మండల అధ్యక్షుడిగా బాబూరమేష్, ప్రధాన కార్యదర్శిగా పి.వెంకటరమణను ఎన్నుకున్నారు. సహ అధ్యక్షులుగా ఎన్. చిట్టెమ్మ, ఎన్. మహమ్మద్ హఫీజుల్లా, అదనపు ప్రధాన కార్యదర్శులుగా బి.శివకుమారి, కె.గణేష్, కోశాధికారిగా డి.రమేష్‌ను ఎన్నుకున్నారు.

తపాలా బీమాపై అవగాహన

రామకుప్పం: గ్రామీణ తపాలా జీవిత భీమాను సద్వినియోగం చేసుకోవాలని పలమనేరు సబ్ డివి జన్ తపాలా ఇన్‌స్పెక్టర్ మదన్‌మోహన్ అన్నారు. గ్రామీణ తపాలా జీవిత బీమా ప్రారంభించి 28 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవా రం రామకుప్పం గ్రామ సచివాలయంలో వెలుగు సమాఖ్య సభ్యులకు అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. సబ్ పోస్టుమాస్టర్ దొరబాబు, పోస్టుమేన్ శ్రీనివాసయ్య, సిబ్బంది శివశంకర్, నాగభూషణం పాల్గొన్నారు.

నేడు కుంభాభిషేకం

కుప్పం : శాంతిపురం మండలం 121 పెద్దూరు పంచాయతీ బెండనకుప్పంలో నూతనంగా నిర్మించిన శ్రీఅభయ ఆంజనేయస్వామి ఆలయ కుంభాభిషేకం, శిలా ప్రతిష్టాపన కార్యక్రమాలు శని, ఆదివారాల్లో జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. శనివారం గణపతి పూజ, కుంభ కలశ స్థాపన, ఆదివారం ప్రాణప్రతిష్ట, నవగ్రహ హోమం, కుంభాభిషేకం, అన్న ప్రసాద వితరణ ఉంటుందని చెప్పారు. భక్తులు పాల్గొనాలని కోరారు.

సారా విక్రేత అరెస్ట్

చౌడేపల్లె: దిగువపల్లె పంచాయతీ సింగిరివారిపల్లెలో సారా విక్రయిస్తున్న ఎం.రామకృష్ణను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రవికుమార్ శుక్రవారం తెలిపారు. అందిన సమాచారం మేరకు దాడి చేయగా, 20 ప్యాకెట్ల సారా, సారా తయారీ సామాగ్రి లభించిందన్నారు. కేసు నమోదు చేసి, నిందితుడిని పుంగనూరు కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారని ఎస్ఐ తెలిపారు.

పట్టుదలతో ఉన్నత శిఖరాలు

- మంత్రి పెద్దిరెడ్డి ఈ పాఠశాలలోనే చదివారు
- పదో తరగతి విద్యార్థులకు ఆల్‌ది బెస్ట్
- ఎంపీ మిథున్‌రెడ్డి


సదుం: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి

సదుం: లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని విద్యార్థులకు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను తన సొంత పిల్లల్లా భావిస్తానని చెప్పారు. విద్యార్థుల ఉన్నత చదువులకు, వారి తల్లిదండ్రుల సమస్యల పరిష్కారానికి తనను ఎప్పుడైనా సంప్రదించవచ్చని తెలిపారు. మంత్రి, తన తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇదే పాఠశాలలో చదివారని గుర్తు తెచ్చుకున్నారు. ఉదయం లేచి ఇంటి పనులు ముగించుకుని గ్రామం నుంచి కాలినడకన వచ్చేవారని, మళ్లీ ఇంటికి చేరుకుని వ్యవసాయ పనులు చూసుకుని, చదువుకునే వారని తెలిపారు. పెద్దలు, ఉపాధ్యాయుల సూచనలు పాటించడంతో ఉన్నత స్థాయికి చేరుకున్నారని చెప్పారు. రానున్న విద్యాసంవత్సరం నుంచి పాఠశాలలో బాలికల జూనియర్ కళాశాల ఏర్పాటు కానుండడం అభినందనీయమన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఉత్తమ కోర్సులను ఎంపిక చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలలని ఆశీర్వదించారు. జగనన్న విద్యా కానుక, అమ్మఒడిపై ఆరా తీశారు.

పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం

పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాలను ఆదర్శవంతంగా నిలిపేందుకు, అభివృద్ధికి తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు. సొంత ఖర్చుతో కంప్యూటర్ లాబ్, టీచింగ్ కోసం ఫ్యాకల్టీని ఏర్పాటు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు సోమశేఖర్‌రెడ్డి, రత్నశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, కృష్ణారెడ్డి, అజయ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ ఉషారాణి, వైస్ సర్పంచ్ బాబురెడ్డి, హెచ్ఎం ఫజురుల్లా తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వం.. సీతారామ కల్యాణం


కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

చౌడేపల్లె: మండలంలోని బిల్లేరు గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శుక్రవారం సీతారామ కల్యాణం కమనీయంగా సాగింది. తొలుత అర్చకులు ఆనందాచార్యుల ఆధ్వర్యంలో విగ్రహాలకు ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం గణపతి పూజ, నేత్రాన్మలనం, కలశ ఉద్వాసన, కుంభాభిషేకం, పంచామృతాభిషేకం, అలంకారం, అర్చనలు, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం చేశారు. తదుపరి కల్యాణోత్సవం జరిగింది. వివిధ గ్రామాలనుంచి అధిక సంఖ్యలో విచ్చేసి భక్తులు వీక్షించి తరించారు. అన్నదానం చేశారు.

టీడీపీది శునకానందం

కుప్పం: అబద్దాలతో ప్రజలను తప్పుదారి పట్టించేందుకు నిత్యం కుయుక్తులు పన్నే తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపైనా అదే పద్ధతిని పాటించిందని వైఎస్సార్ సీపీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. శాంతిపురంలో శుక్రవారం రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు నాయకులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై టీడీపీ తీరును ఎండగట్టారు. పరీక్షల్లో 98 మార్కులు సాధించిన విద్యార్థి మిగతా రెండు మార్కులు ఎందుకు తగ్గాయని ఆలోచిస్తే, కేవలం రెండు మార్కుల వచ్చిన వాడు సంబరాలు చేసుకున్నట్టు ఉందన్నారు. స్థానిక సంస్థలతో సహా రాష్ట్రంలో గత నాలుగేళ్లగా జరిగిన అన్ని ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తిరుగులేని విజయాలను సాధించిందని గుర్తు చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జనం పూర్తిగా సానుకూలంగా ఉన్నారని చెప్పారు. ప్రతి కుటుంబం ఒకటికి మించిన పథకాలను అందుకుంటోందని తెలిపారు. నాయకులు వరదరాజులు, చలపతి, వీరభద్ర, మురుగేష్, రామకృష్ణారెడ్డి, గౌస్‌బేగ్, సోమారెడ్డి, చిన్నప్ప, జనార్దనరెడ్డి, గజ్జల రమేష్, రామచంద్ర, అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయం


సదుం: మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి

సదుం: మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ ఎల్లప్ప, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో వైఎస్సార్ ఆసరాపై అవగాహన సమావేశం నిర్వహించారు. మహిళా సంఘ సభ్యులకు చేకూరనున్న లబ్ధిని వివరించారు. చెరుకువారిపల్లె, కంభంవారిపల్లె గ్రామాల్లో కూడా అవగాహన సమావేశాలు జరిగాయి. ఏపీఎం హరిప్రసాద్, సీసీ మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్‌లు ఉషారాణి, ఐశ్వర్య, రెడ్డిదీప పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు


రొంపిచెర్ల : సరస్వతి పూజ


సోమల : నంజంపేటలో

పలమనేరు: మండలంలోని పెంగరగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఎంఈఓ లీలారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. హెచ్ఎం బాలసుందరం, ఉపాధ్యాయ బృందం, సీఆర్పీలు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె : క్రమశిక్షణతో చదువుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప తెలిపారు. మండలంలోని లక్కనపల్లె, పెద్దచల్లారగుంట, నెల్లిపట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం వార్షికోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. సరస్వతీదేవి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. లక్కనపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకునేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. జెడ్పిటీసీ కేశవులు, ఎంఈఓ సాయి లీల, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: స్థానిక ఆదర్శ పాఠశాలలో వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సరస్వతి పూజ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఇన్‌చార్జి ప్రిన్సిపల్ లక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మీనాక్షి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి పాల్గొన్నారు. డీవైఈఓ ఆనందరెడ్డి, ఎంఈఓ సిద్ధరామయ్య, హెచ్ఎం తాతయ్య, నాదమునిరెడ్డి ఎస్ఎంసీ చైర్మన్ రఫీ పాల్గొన్నారు.

వి.కోట: పసలమంద ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమానికి ఎంపీపీ యువరాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. బహుమతులు ప్రదానం చేశారు. ఎమ్మెల్యే వెంకటేగౌడ వితరణగా పంపిన పరీక్ష కిట్లను ఎంపీపీ పంపిణీ చేశారు. సింగిల్ విండో చైర్మన్ గోపిరెడ్డి, సర్పంచ్ రామచంద్రప్ప, వైస్ సర్పంచ్ రమణప్ప, మాజీ సర్పంచ్ ఉమాపతి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ జయప్ప, కన్వీనర్లు రమేష్, నాగరాజు పాల్గొన్నారు.

సోమల: నంజంపేట ఉన్నత పాఠశాలలో జరిగిన పదోవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి వైస్ ఎంపీపీ సయ్యద్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెచ్ఎం కుసుమాంబ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సోమల,పెద్ద ఉప్పరపల్లె ఉన్నత పాఠశాలల్లో కూడా వీడ్కోలు సమావేశాలు నిర్వహించారు.


పలమనేరు: పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


బైరెడ్డిపల్లె: బహుమతులు ప్రదానం


కల్లూరు పాఠశాలలో..


వీకోట: పాఠశాలకు కంప్యూటర్ వితరణ

క్షయ రహిత సమాజమే లక్ష్యం


కల్లూరులో విద్యార్థులు, వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ


పలమనేరు: అవగాహన ర్యాలీ


పుంగనూరు: వైద్య సిబ్బంది ర్యాలీ


సదుం: ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది


పెద్దపంజాణి అవగాహన ర్యాలీ

పలమనేరు: క్షయ రహిత సమాజ నిర్మాణం సమష్టి బాధ్యతని వైద్యాధికారి మల్లికార్జునరెడ్డి తెలిపారు. ప్రపంచ క్షయవ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆరోగ్య వైద్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో ర్యాలీ జరిగింది. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి, కొలమాసనపల్లె ఆరోగ్య అధికారులు, ఆశాలు, సిబ్బంది బ్యానర్లతో ర్యాలీ నిర్వహించారు. టీబీని పూర్తిగా నిర్మూలిద్దామంటూ ప్రతిజ్ఞ చేశారు.

పుంగనూరు: తీవ్రమైన దగ్గు, జ్వరం, దగ్గిన సమయంలో రక్తం పడడం, ఆకలి లేకపోవడం క్షయవ్యాధి లక్షణాలుగా గుర్తించి, నివారణ చేసుకోవాలని వైద్యాధికారులు సల్మాబేగం, బాలసాయిరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పలు పాఠశాలల్లో క్షయవ్యాధిపై అవగాహన సదస్సులు నిర్వహించారు. సూపర్‌వైజర్లు దేవానంద్, సిద్ధార్థరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె : పీహెచ్‌సీ ఆధ్వర్యంలో క్షయవ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి విజయ్‌చంద్ర, హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రమ్మ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

చౌడేపల్లె: క్షయ వ్యాధిను తొలి దశలోనే గుర్తిస్తే నివారణ సాధ్యమని డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. మండల కేంద్రంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. టీబీ నిర్మూలన పర్యవేక్షకులు సిద్ధు, సిబ్బంది పాల్గొన్నారు.

సోమల: మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. సీహెచ్ఓ అమరనాథ్, పీహెచ్ఎం ఇంద్రావతి, పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): కల్లూరులో విద్యార్థులతో కలసి వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. మెడికల్ ఆఫీసరు జానకీరావు మాట్లాడుతూ క్షయవ్యాధిని నయం చేసే మందులు ఉన్నాయని తెలిపారు. ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి అహమ్మద్, షాజిద్ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంచిపెట్టారు. హెచ్ఎం తాతయ్య పాల్గొన్నారు.

సదుం: స్థానిక సీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు నీలకంఠ, ఉదయభాస్కర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: పీహెచ్‌సీ వైద్యాధికారి దినేష్‌కుమార్ నాయక్ ఆధ్వర్యంలో పురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీహెచ్‌వో కాంతమ్మ, సూపర్‌వైజర్ పంకజ, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: పెద్దపంజాణి, రాయలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మురళీకృష్ణ, నిరంజన్ కుమార్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో విద్యార్థులు, సిబ్బంది అవగాహన ర్యాలీ చేపట్టారు.

రామకుప్పం: మండలంలోని విజలాపురం పీహెచ్‌సీ పరిధి ఆనిగానూరులో వైద్యాధికారి అల్తాఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో క్షయవ్యాధి నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వి.కోట: సీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పట్టణంలో ర్యాలీ చేపట్టి క్షయవ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు. మానవహారం నిర్వహించారు. వైద్యాధికారులు ప్రవీణ్‌కుమార్, కిజియారాణి, జితేంద్ర, హెడ్ నర్స్‌సుమతీ, సూపర్‌వైజర్ హరిప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

గంగవరం: వైద్యాధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విద్యార్థులతో వైద్య సిబ్బంది క్షయ వ్యాధి నిర్మూలన అవగాహన ర్యాలీ చేపట్టారు.

బైరెడ్డిపల్లె,వీకోటలో బైపాస్‌కు ఓకే

పలమనేరు నియోజకవర్గంలోని మండల కేంద్రాలైన బైరెడ్డిపల్లె, వీకోటలో బైపాస్ రోడ్ల నిర్మాణానికి రంగం సిద్ధమైంది. ఈ మేరకు రోడ్డు రవాణా, మంత్రిత్వశాఖ(రోడ్డు రవాణా, రహదారులశాఖ) శుక్రవారం భూసేకరణ రాజపత్రాన్ని విడుదల చేసింది. దీనిపై అభ్యంతరాలు, ఆక్షేపణలుంటే 21రోజుల్లోపు ఆర్‌డీవోకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని సూచించారు.


బైరెడ్డిపల్లెలో ఇరుకు రోడ్డు


బైపాస్ రోడ్డు నిర్మించనున్న వీ.కోట మండల కేంద్రం

- రూ.70 కోట్లు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం
- బైరెడ్డిపల్లెలో 6కి.మీ, వీకోటలో 10 కిలోమీటర్ల మేర రోడ్డు
- భూసేకరణ కోసం రాజపత్రం విడుదల చేసిన ఎన్‌హెచ్
- త్వరలోనే ప్రారంభం కానున్న బైపాస్‌రోడ్డు పనులు

పలమనేరు : వీకోట, బైరెడ్డిపల్లె మండల కేంద్రాల్లో బైపాస్ రోడ్ల పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. జిల్లాలో బైపాస్ రోడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.290 కోట్లను మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఇందులో వీకోట, బైరెడ్డిపల్లె మండల కేంద్రాలకు బైపాస్ రోడ్ల భూసేకరణ, నిర్మాణాలకు రూ.70 కోట్లను వెచ్చించనున్నారు. బైరెడ్డిపల్లె వద్ద ఆరు కిలోమీటర్ల మేర, వీకోటలో 10 కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్ల నిర్మాణం జరుగునుంది. భూసేకరణకు సంబంధించిన ప్రక్రియ పూర్తికాగానే టెండర్లను పిలువనున్నట్టు ఎన్‌హెచ్ డీఈ శివరామ్ తెలిపారు.

బైపాస్ రోడ్డు వెళ్లే మార్గాలివే..

బైరెడ్డిపల్లెకు సంబంధించి పలమనేరు- వీకోట మార్గంలో ఎడమ వైపుగా సేఫ్ సోల్డర్స్ నాలుగు లైన్ల బైపాస్ నిర్మాణం జరుగనుంది. ఇందుకోసం బైరెడ్డిపల్లె, దేవదొడ్డి రెవెన్యూ గ్రామాల పరిధిలో జాతీయరహదారి నం:42లో 315/900 కి.మీ నుంచి 318/250 వరకు ఆరు కిలోమీటర్ల మేర భూసేకరణ జరుగనుంది. అదే విధంగా వీకోట మండలకేంద్రం వద్ద కిమీ 333/400 నుంచి 340/900 వరకు నెరిన్నపల్లె, పత్రపల్లె, పైపల్లె రెవెన్యూ గ్రామాల పరిధిలో పది కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం కోసం భూసేకరణ చేపట్టనున్నారు.

ట్రాఫిక్ ఇక్కట్లు తప్పినట్టే...

ఇప్పటికే పలమనేరు-కుప్పం రోడ్డు విస్తరణ పనులు రూ.272 కోట్ల వ్యయంతో చేపట్టారు. బైరెడ్డిపల్లె, వీకోట మండల కేంద్రాల్లో రోడ్లు మరీ ఇరుకుగా ఉన్నాయి. దీంతో బైపాస్ రోడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. పలు దుకాణాలు, భవనాలను కూల్చివేయాలని గతంలో హైవే అధికారులు నిర్ణయించారు. సర్వే చేపట్టి భవనాలకు మార్కింగ్ ఇచ్చారు. బైపాస్ నిర్మాణాలు పూర్తయితే ఈ మార్గంలో ముఖ్యంగా ఈ రెండు మండల కేంద్రాల్లో ట్రాఫిక్ సమస్య తీరుతుంది. భారీ వాహనాలు పట్టణాల్లోకి రాకుండా బైపాస్‌లో వెళుతాయి. మరోవైపు బైపాస్‌లు రానున్న మార్గాల్లో భూములకు ఇప్పటికే విలువ పెరిగింది. ప్రాంతాలు అభివృద్ధి చెందడం ఖాయం.

కోవిడ్ వ్యాక్సిన్ వేసుకోని వారి గుర్తింపు

- భయంతో వేసుకోలేదని సమాధానం
- ఒప్పించి వ్యాక్సిన్ వేయించిన వైనం

పలమనేరు: ఇప్పటిదాకా కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోని వారిని గుర్తించి, వారుకున్న అపోహలను తొలగించి టీకాలు వేయించిన కార్యక్రమం శుక్రవారం పట్టణంలోని లయన్స్‌సేవా కేంద్రంలో యూనిసెఫ్ ప్రాక్సిస్ ఆధ్వర్యంలో జరిగింది. స్థానిక జనవికాసంస్థ ద్వారా వీరు నియోజకవర్గంలోని పలమనేరు, గంగవరం, పెద్దపంజాణి మండలాల్లో ఎస్సీ, ఎస్టీలు అధికంగా నివసించే ఎనిమిది గ్రామాల్లో వలంటీర్ల ద్వారా సర్వే చేపట్టి వ్యాక్సిన్ వేసుకోని 110 మందిని గుర్తించారు. వీరికున్న భయాలను పోగొట్టి వారికి వ్యాక్సిన్ వేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రాక్సిస్ స్టేట్ కోఆర్డినేటర్లు రామలింగేశ్వరావు, మోహన్ మాట్లాడుతూ మూడు దఫాల వ్యాక్సినేషన్లలో కొందరు ఎందుకు టీకాలు వేసుకోలేదో కారణాలు తెలుసుకుని సమస్య పరిష్కారానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. భయంతో వేసుకోలేదని చెప్పడంతో అపోహలు తొలగించి వ్యాక్సిన్ వేయించినట్లు పేర్కొన్నారు. డాక్టర్ మల్లికార్జున రెడ్డి, ఏఎస్‌డబ్ల్యూవో షకీలా, జెడ్పీటీసీ మల్లికరంగనాథం, డీటీ సూర్య ప్రకాష్ నాయక్, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు ప్రమీల, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ విజయంపై సంబరాలు


శాంతిపురం: సంబరాల్లో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు

శాంతిపురం: ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తిరుగులేని ఆధిపత్యం చూపడంపై ఆ పార్టీ శ్రేణు లు సంబరాలు చేసుకున్నాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి సందడి చేశారు. రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడు ఏ ఎన్నికలు జరిగినా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ తిరుగులేని విజయాలను సొంతం చేసుకుంటుందని చెప్పారు. కార్పొరేషన్ల డైరెక్టర్లు చెంగప్ప, కృష్ణమూర్తి, సుబ్బరాజులు, సుకుమార్, వైస్ ఎంపీపీ పట్టాభి, రెస్కో మాజీ చైర్మన్ చక్రపాణిరెడ్డి, నాయకులు రఘురామిరెడ్డి, విజయకుమార్, రమేష్, చంగమరాజు, భాస్కర్‌రెడ్డి, దేవేంద్రప్ప, అశ్వత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ సంబరాలు

గుడుపల్లె: ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ 6 స్థానాలను గెలుచుకోవడంతో వైఎస్సార్ సీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. శుక్రవా రం మండల కేంద్రమైన గుడుపల్లె బస్టాండులో బాణసంచా పేలుస్తూ, ఆనందాన్ని వ్యక్తం చేశారు. రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి, వినాయక ఆలయంలో పూజలు చేశారు. ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణమూర్తి, నాయకులు రామమ్మూర్తి, రవి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు కంటి వైద్య శిబిరం

కుప్పం: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సాయి మాతా సేవా ట్రస్టు వ్యవస్థాపకుడు జగదీష్ బాబు తెలిపారు. బెంగళూరు శారద కంటి ఆస్పత్రి సౌజన్యంతో కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉదయం 9 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందని, అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని చెప్పారు.

అన్నదానం

పలమనేరు: పట్టణానికి చెందిన జీలు తన మిత్రులసాయంతో చేపట్టిన అన్నదాన కార్యక్రమం శుక్రవారం నాటికి మూడొందల రోజులకు చేరుకుంది. స్థానిక బుద్ధిమాద్యం సెంటర్‌లో వారు అన్నదానం చేశారు. కేవలం మిత్రుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా చేపడుతున్నట్టు నిర్వాహకుడు జీలు తెలిపారు. ఇందుకు సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు